



## బోడుప్పల్ మేయర్, డిప్యూటీ మేయర్‌నీ సన్మానించిన చిన్నం బీరప్ప కురుమ

వాయిస్ టుడే న్యూస్, జులై 22 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా ఎన్నికైన తోటకూర అజయ్ యాదవ్ ని మరియు డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన కొత్త స్రవంతి కిశోర్ గౌడ్ ను ఈస్ట్ బోడుప్పల్ కురుమ సంఘం అధ్యక్షుడు చిన్నం బీరప్ప కురుమ, ప్రధాన కార్యదర్శి కెమిడి రమేష్ కురుమ, ఆధ్వర్యంలో శాలువా కప్పి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ బోడుప్పల్ కురుమ సంఘం సభ్యులు గొరిగే నరసింహ కురుమ, ఆసర్ల బీరప్ప కురుమ, కౌడే రమేష్ కురుమ, కౌడే సంజీవ కురుమ, కెమిడి శ్రీశైలం కురుమ, బండ్రు ఆంజనేయులు కురుమ, రేగు శేఖర్ కురుమ, దావర యాదగిరి కురుమ, సంకరి విటల్ కురుమ, చిర్ర రాజు కురుమ ,ఎనికేపల్లి యాదగిరి కురుమ, దయ్యాల సంతోష్ కురుమ, బిదని సిద్దులు కురుమ, కుల పెద్దలు హాజరైనారు.

## ఆషాఢమాసంల గోరింటాకు పెట్టు కోవడం ఎందుకనగా..

### వాటి వల్ల ప్రయోజనాలు





వరంగల్ (వాయిస్ టుడే) జూలై 21 : సీతాదేవి లంకలోని అశోకవనంలో తానుంతకాలం ప్రతి రోజు తన కష్టాలను గోరింటాకు చెట్టుతో చెప్పుకున్నదట. రావణ సంహారం అనంతరం అయోధ్యకు తిరిగి వెళ్లేటప్పుడు ఈ గోరింటాకు చెట్టుకు తాను ఏదైనా చేయాలని అనుకున్నదట. ఇందులో భాగంగానే సీతమ్మ గోరింటాకు చెట్టును వరం కోరుకోమంది.

- అయితే గోరింటాకు చెట్టు మాత్రం తనకు ఎలాంటి వరాలొద్దని చెప్పింది. ప్రస్తుతం నీ మోము ఎలా సంతోషంతో కళకళలాడుతుందో.. సీతమ్మలాగానే లోకంలోని మహిళలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించింది. అందుకు గోరింటాకు నిజాయితీకి సీతాదేవి మెచ్చి.. గోరింటాకు చెట్టుకు ఓ వరం ఇచ్చింది.
- ఇకపై స్త్రీ సౌభాగ్యం చిహ్నంగా ఈ గోరింటాకు మానవలోకంలో ప్రసిద్ధి చెందుతుంది. తనవర్ణం వలన చేతులకు, కాళ్లకూ అందాన్నిచ్చే అలంకారవస్తువుగా వాడబడుతుంది. ముఖ్యంగా ఆషాడమాసంలో ఈ గోరింటాకు పెట్టుకోవడం వలన శ్రీ మహాలక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని అదే ఈచెట్టుజన్మకు సార్థకత అని చెప్పిందట.
- అందరూ గోరింటాకుచెట్టు ఆకుల పసరుతో చేతులు కాళ్లూ అందంగా తీర్చుకుంటు ఉంటారు అని వరం ఇచ్చింది.
- ఆసమయంలో కుంకుమకు సందేహం కలుగుతుంది. నుదుటన కూడాఈ ఆకు వలన బొట్టు దిద్దుకుంటారేమో..నా ప్రాధాన్యత తగ్గిపోతుందేమోనని సీతమ్మతో ఆసందేహం చెప్పగా%ా%. నుదుటన గోరింటాకు పండదు అంటుంది....కావాలంటే చూడండీ గోరింటాకు నుదుటన పండదు.
- పెద్దోళ్ళు ఏంచెప్పినా దూరదృష్టితోనే చెబుతారండీ. గోరింటాకు చెట్టును ఆషాడమాసంలో ఎవరు ప్రార్థిస్తారో.. వారి చేతుల్లో గోరింటాకు పెట్టుకుంటారో.. వారికి సకలసంపదలు, సుఖసంతోషాలు చేకూరుతాయి. వారి జీవితం సంతోషకరంగా ఉంటుందని చెప్తుంది.
- అందుకే ఆషాడ మాసంలో గోరింటాకును మహాలక్ష్మీదేవిని ధ్యానించి చేతులు పండేంతగా పెట్టుకుంటే.. మహిళలకు ఎలాంటి కష్టాలుండవని.. శ్రీ మహాలక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని పురాణాలు చెప్తున్నాయి.
- “ఆషాడమాసం “ లో చేతులకు గోరింట పెట్టుకోవడం ఒక ఆచారంగా మన సమాజంలో స్థిరపడింది. అలంకరణలో భాగమని భావించినా, దీని వెనుక ఎన్నో ప్రత్యేకతలు దాగి ఉన్నాయి. గోరింటాకు మహిళల చేతులకూ, పాదాలకూ అందాన్ని రెట్టింపు చేస్తుంది. ఇదేదో అలంకరణ కోసం తెచ్చిన ఆడంబరం కాదు.
- గోరింటాకు పెట్టుకోవడం వెనుక ఎన్నో ప్రయోజనాలు దాగి ఉన్నాయి.
- ఆషాఢ మాసంలో వాతావరణ ప్రభావం వల్ల అనేక సూక్ష్మ క్రిములు వ్యాపిస్తూ ఉంటాయి.
- వానల రాకతో గాలిలో, నీటిలో వీటి శాతం ఎక్కువగా ఉంటుంది.
- తేమలో ఉండే సూక్ష్మ క్రిముల ప్రభావం చేతులు ద్వారా, పాదాల ద్వారా చర్మ రంధ్రాలగుండా శరీరంలో ప్రవేశించకుండా గోరింటాకు కవచంగా పనిచేస్తుంది.
- అంతేకాదు, గోరింటాకు ఒత్తిడిని, వేడిని తగ్గిస్తుంది. స్త్రీ అరచేతి మధ్యలో గర్భాశయా నికి రక్తం చేరవేసే ప్రధాన నాడులు ఉంటాయి.
- గోరింటాకు ఆ నాడుల్లో ఏర్పడే అతి ఉష్ణాన్ని లాగేస్తుందని, తద్వారా గర్భాశయ దోషాలు తొలగిపోతాయని చెబుతున్నది మన ఆయుర్వేద శాస్త్రాలు.



## జవాన్లు తోడుగా.. తల్లీబిడ్డలు ఒడ్డుకు చేరగా..

చర్ల: ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దట్టమైన అడవుల్లో ఉన్న వందల గ్రామాలకు బీజాపుర్ జిల్లా కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ క్రమంలో ‘196 సీఆర్పీఎఫ్ కోబ్రా జవాన్లు’ నయాపార గ్రామానికి చెందిన ఓ బాలింత, నవజాత శిశువును వైద్యం కోసం సురక్షితంగా నదిని దాటించారు. ఊసూరు-నంబి మధ్యలో ఉన్న నంబిధార నది పొంగి పొర్లడంతో బాలింత, శిశువును డ్రమ్ములు, చెక్క బల్లపై కూర్చోబెట్టి అతికష్టం మీద అవతలి ఒడ్డుకు చేర్చారు. అనంతరం తల్లీబిడ్డలను ఊసూరు ఆసుపత్రిలో చేర్పించి జవాన్లు మానవత్వం చాటారు.

## రూ.500 కోట్లతో భారీ పర్యాటక కేంద్రం

### ఏర్పాటుకు ముందుకొచ్చే కంపెనీలకు రాయితీ

హైదరాబాద్: అమెరికాలోని లాస్ వేగాస్‌లో ప్రసిద్ధి చెందిన ‘స్పియర్ సెంటర్’ మాదిరిగా హైదరాబాద్‌లో ఆహ్లాదకరమైన వినోదాన్ని పంచే అత్యంత భారీ పర్యాటక కేంద్రా(తెలంగాణ ఫ్యూచరిస్టిక్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్)న్ని ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. సుమారు రూ.500 కోట్లు వ్యయమయ్యే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ముందుకొచ్చే సంస్థలకు నిబంధనల ప్రకారం రాయితీలిచ్చి ప్రోత్సహించాలని సర్కారు నిర్ణయించింది. తెలంగాణ ఫ్యూచరిస్టిక్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రాధాన్యాంశంగా పరిశీలిస్తుందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. దీని ఆవిష్కరణకు ఖర్చయ్యే రూ.500 కోట్ల నిధులను సమకూర్చేందుకు ఏదైనా వాణిజ్య సంస్థ ముందుకొస్తే ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ప్రభుత్వపరంగా నిధుల సమీకరణను కూడా పరిశీలిస్తామని చెప్పారు. సోమవారం సచివాలయంలో ఫ్యూచరిస్టిక్ కేంద్రంపై కొందరు పారిశ్రామికవేత్తలు ఇచ్చిన ప్రజంటేషన్‌ను మంత్రి ఆసక్తిగా తిలకించారు. భారీ మాల్ తరహాలో ఉండే ఈ కేంద్రంలో సమావేశ మందిరాలు, సినిమా ప్రదర్శనల ఏర్పాట్లతో పాటు తెలంగాణ ఘనచరిత్ర, సాధించిన అభివృద్ధి, భవిష్యత్తు గమ్యాల గురించి అవగాహన కల్పించే విభాగాలు ఉంటాయని శ్రీధర్‌బాబు వెల్లడించారు. పర్యాటకులను కూడా ఈ కేంద్రం విశేషంగా ఆకర్షిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ శ్రీరంగారావు, వివిధ కంపెనీల ప్రతినిధులు సుమన్ వల్లపురెడ్డి, హన్మంతరెడ్డి, పునీత్, శ్రీకాంత్ పరమాత్ముని, సునీల్ లడ్డా తదితరులు పాల్గొన్నారు.

## విభజన హామీలకు నిధులు తెచ్చేలా కృషిచేయాలి

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పొన్నం వినతి

హైదరాబాద్: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ విభజన హామీలకు సంబంధించిన నిధులు తీసుకొచ్చేలా రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి తెలంగాణ ఎంపీలు సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. సోమవారం సచివాలయం మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రానికి రావాల్సిన ప్రతి రూపాయిని కేంద్రం ఇవ్వాలన్నారు. “నిధుల కేటాయింపులో తెలంగాణకు గడచిన పదేళ్లపాటు అన్యాయం జరిగింది. స్మార్ట్ సిటీల విషయంలో తగిన న్యాయం చేయలేదు. హైదరాబాద్ అభివృద్ధికి సరిపడా నిధులను కేంద్రం కేటాయించడం లేదు. మెట్రో వాటర్ వర్క్స్, మౌలిక సదుపాయాలు, చెరువుల అభివృద్ధి, మెట్రో, ఓఆర్ఆర్ తదితర అంశాలపై రాష్ట్రానికి న్యాయం చేయాలి. నవోదయ విద్యాలయాలు, సైనిక పాఠశాలలను మంజూరు చేయాలి. నిత్యావసర వస్తువులు, ఇంధన ధరలు తగ్గించాలి. నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తిచేయడానికి రాష్ట్రాన్ని ఆదుకోవాలి. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులు, ఉస్మానియా, వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు నిధులివ్వాలి” అని పొన్నం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## సొంత డబ్బుతో ఇంటిపైనే సైన్స్ ల్యాబ్





మహబూబ్‌నగర్: విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రూ.12 లక్షల సొంత నిధులతో ఇంటిపైనే ప్రయోగశాల ఏర్పాటు చేశారు మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు టీఎన్ శ్రీధర్. ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతులతో కూడిన ప్రయోగశాలల్లో విద్యార్థులు ఇబ్బందులు పడటాన్ని చూసిన ఆయన.. తనకు, తన భార్య సురేఖ(ప్రభుత్వ ఉపాధ్యాయురాలు)కు వచ్చిన జీతం డబ్బులతోపాటు మరికొంత సొమ్ము జమచేశారు. మహబూబ్‌నగర్ రాజేంద్రనగర్‌లోని తన ఇంటిపైనే షెడ్డు నిర్మించి కుర్చీలు, బల్లలతోపాటు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన ప్రయోగాలకు కావాల్సిన పరికరాలు, రసాయనాలు సమకూర్చారు. సైన్స్, ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన 1,500 పుస్తకాలతో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. దీన్ని అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా 2022 అక్టోబరు 15న ప్రారంభించారు. ప్రైవేటు విద్యార్థులను అనుమతిస్తున్నా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తన ప్రయోగశాలలో మొదటి ప్రాధాన్యం ఉంటుందని చెబుతున్నారు. 2022లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్నారు. ఆయన సారథ్యంలో విద్యార్థులు చేసిన ప్రయోగాలు కొన్ని జాతీయస్థాయికి ఎంపికవ్వడం విశేషం.



## ఉమెన్స్ కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారదకు శుభాకాంక్షలు తెలిపిన కరీంనగర్ సెర్ప్ నాయకులు

సైదాపూర్ (వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారదకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెర్ప్ నాయకులు సోమవారం బుద్ధ భవన్ లోని తన చాంబర్లో కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుర్రం రమేష్ గౌడ్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మొలుగూరి సంపత్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు అనపురం రమేష్ గౌడ్, కరీంనగర్ జిల్లా నాయకులు గంప సంపత్ కళ్ళపెల్లి మల్లేశం లు ఉన్నారు.



## గుండె పోటుతో ఎస్. టి. ఓ మృతి

### కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూలై ,22 పాలమూరు: డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీసులో సబ్ ట్రెజరీ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న టి. మోహన్ రాజు (54) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం ఉదయాన్నే విదులకు హాజరయిన మోహన్ రాజు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయలో గుండె పోటు తో ఇబ్బంది పడుతు ఒక్కసారిగా కింద పడి పోయాడు.కాసేపటికి ఇది గమనించిన కార్యాలయ సిబ్బంది మొహన్ రాజుని మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రికి తరలించే లోపే మృతిచేందారు.వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన మోహన్ రాజు మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయంలోని ట్రెజరీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు.మోహన్ రాజు ఆకస్మిక మృతి విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి జిల్లా జనరల్ ఆసుపత్రి కి వేళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## హైకోర్టు ఉద్యోగుల కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా జస్టిస్ కె.సురేందర్

హైదరాబాద్: ఏపీ, తెలంగాణ హైకోర్టు ఉద్యోగుల కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేందర్ ఎంపికయ్యారు. ఈ సొసైటీ కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా ఎస్.హరినాథ్, కార్యదర్శిగా హెచ్.ప్రద్యుమ్నకుమార్, సంయుక్త కార్యదర్శిగా ఆర్.అరుణ్‌కుమార్‌రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఎం.డి.మునిస్వామి, బి.ఝాన్సీలక్ష్మీబాయి, ఎ.రజని, కె.వెంకటేశ్, మహమ్మద్ హమీద్, సీహెచ్.సరోజినీబాయి, బి.సుదర్శన్, సయ్యద్ రియాజ్‌లు ఎంపికయ్యారు. ఎన్నిక అనంతరం కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడైన జస్టిస్ కె.సురేందర్‌ను సన్మానించారు.



## అతిథి అధ్యాపకులకు వేతనాల పెంపుపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం

హైదరాబాద్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకుల గౌరవ వేతనాల పెంపునకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశించారు. మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నేత కటకం మృత్యుంజయం ఆధ్వర్యంలో అతిథి అధ్యాపకుల సంఘం ప్రతినిధులు సోమవారం సచివాలయంలో మంత్రిని కలిసి తమ సమస్యలు విన్నవించారు. అధ్యాపకుల వేతనాలను ఇప్పుడున్న రూ.28 వేల నుంచి రూ.42 వేలకు పెంచుతామని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిన విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని శ్రీధర్‌బాబు వెంకటేశానికి సూచించారు. ప్రతిపాదనల దస్త్రంపై సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడతానని తెలిపారు. శాశ్వత అధ్యాపకుల నియామక ప్రక్రియ జరుగుతున్నందున.. అతిథి అధ్యాపకులను తొలగించకుండా సూపర్ న్యూమరరీ పోస్టులు సృష్టించే విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.